

# వజ్రం లాంటి మనిషి

గంటి రమాదేవి

రిపబ్లిక్ దినోత్సవంనాడు సేవా మెడల్స్ బహూకరిస్తున్నాడు రాష్ట్ర హోం మంత్రి రామదాసు.

సర్కిల్ ఇనస్పెక్టర్ రాఘవరావుకు తన పేరు మెడల్స్ పొందే వాళ్ళ లిస్టులో వుండడం ఆశ్చర్యంగా వుంది. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బ్రిటిష్ హయాంలో చేరి రిటైరయేసరికి సర్కిల్ గానే వుండిపోయిన తనకు ప్రభుత్వం గుర్తింపు లభించడం, మెడల్, ప్రశంసా పత్రం బహుమతిగా దొరకడం వింతగా వుంది. ఈ మధ్యకాలంలో తను పట్టుకున్న పెద్ద కేసులేవీ లేవు. ఏదో రొటీన్ కేసులు తప్ప. ఏదో పొరభాటు జరిగివుంటుంది. ఆఖరి క్షణంలో అది తెలుస్తుందని అనుకుంటున్న రాఘవరావు, బహుమతి ప్రదానంరోజు దగ్గరకు రావడం, తనకు ఆహ్వానం అందడం, కలలో జరిగినట్టుగా వుంది.

రాఘవరావు వంతువచ్చింది. ఆనందంతోను, సంభ్రమంతోను ముందుకు నడిచాడు రాఘవరావు. కవాతు చేసుకుంటూ హోంమంత్రి అందించిన మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నాడు. అద్భుతమైన సేవ లందించినందుకు ఆ మెడల్. రాఘవరావుకు తను అందించిన ఆ "అద్భుతమైన" సేవలేమిటో అర్థంకాలేదు. అర్హతలేని తనకు ఆ పతకం రావడం అసంతృప్తిగా కూడా వుంది.

మంత్రికి కృతజ్ఞతలు చెప్పబోతూ కొరడాతో కొట్టిన వాడిలా వంగున గెంతాడు ఆయన్ను చూసి. రాఘవరావు కంగారును చూసి మంత్రి భుజం తట్టి అన్నాడు. "కంగారు పడకండి" అన్నాడు.

> రాఘవరావు. ప్రశంసాపత్రం అందుకున్నాడు. అద్భుతమైన సేవ లందించినందుకు ఆ మెడల్. రాఘవరావుకు తను అందించిన ఆ "అద్భుతమైన" సేవలేమిటో అర్థం కాలేదు. అర్హతలేని తనకు ఆ పతకం రావడం అసంతృప్తిగా వుంది.

"...స ... సర్... ఇది" తత్తరపాటుగా అన్నాడు రాఘవరావు.

"అవును. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా మీరు గోదావరి లంకల్లో అందించిన సేవలకు."

అయోమయంగా చూస్తూ రాఘవరావు వెనక్కు నడిచి వెళ్ళిపోయాడు.

"గోదావరి లంకలు..."

రాఘవరావు మనసు కాంతి వేగంతో గతంలోకి పరుగుతీసింది.

* * *

గాంధీజీ ఆంధ్ర పర్యటనలో భాగంగా లంబాజీపేట వస్తున్నాడని ప్రచారం మొదలయింది. బ్రిటిష్ ఇండియాలో జిల్లా పోలీసాధికారి సాధారణంగా ఇంగ్లీషువాడే వుండేవాడు. రాఘవరావు సబ్ఇన్స్‌పెక్టర్‌గా చేరినకొత్త రోజులు. ఎస్.పి. పిలిచాడనగానే రాఘవరావు వెళ్ళాడు.

"మిస్టర్ రావ్! యు హేవ్ టు గో టు డెల్టా ఇన్ మఫ్టీ. డోన్ట్ టాక్ టు ఎనీ బడీ! దీసీస్ సీక్రెట్." అని గోదావరి లంకల్లో ఒక బందిపోటు తిరుగుతున్నాడని అతని ఆచూకీ తియ్యడానికి రహస్యంగా వెళ్ళమని ఆదేశించాడు.

రాఘవరావుకు గాంధీజీ అంటే ఆరాధనాభావం వుండేది. ఉద్యోగ ధర్మంవల్ల అది బయటపడనిచ్చేవాడు కాదు.

లంబాజీపేటకు గాంధీజీ వస్తున్నాడని పేపర్లలో పడింది. డ్యూటీలో ఎలాగు వెడుతున్నాడు. కాబట్టి. ఆయన్నుకూడా చూడవచ్చు అన్న ఆశ కలిగింది.

బందిపోటు వివరాలున్న ఫైలు తీసుకుని క్షుణ్ణంగా చదివాడు. డెకాయిట్, పేరు కుసేన్ రాముడు. ఈల్ చేపలా పోలీసుల చేతుల్లోనుండి తప్పించుకుంటున్నాడు. స్థితిమంతుల ఇళ్ళలో జొరబడి విలువైన సామాగ్రి, నగలూ దొంగిలించడంలో నేర్పరి. ఎవరి ప్రాణాలకు హాని కలిగించలేదు. కాని, ఎదురు తిరిగిన ఒకరిద్దర్ని గాయపరిచాడు.

గాంధీజీ దర్శనానికి జనం తండోపతండాలుగా లంబాజీపేట చేరుకుంటున్నారు. కలకత్తా మద్రాసు మెయిల్‌లో రాజమండ్రీ వచ్చి, అక్కడనుండి కారులో లంబాజీపేట వస్తారని నిర్వాహకులు ప్రచారం చేసారు.

రాజమండ్రీ రైల్వేస్టేషన్లో రాఘవరావు అందరితోపాటు మద్రాస్ మెయిల్ కోసం నిరీక్షిస్తున్నాడు. మెయిల్ రెండు గంటలలేటు. మఫ్టీలో వున్నాడు కాబట్టి రాఘవరావుకు ధయిర్యం వచ్చింది. జనంలో కలిసిపోయి వాళ్ళ సంభాషణ వింటున్నాడు.

"అహింస... అహింస అంటే వింటాడుటండీ బ్రిటిషువాడు. దెబ్బకు దెబ్బ... రక్తానికి రక్తం... ఇలా వుండాలి... నేతాజీ... మన అల్లూరి... ఇదీ మగాడ్తనం అంటే... అహింసతో మనకు స్వరాజ్యం రావచ్చేమో గాని తొందరగా మాత్రం రాదు."

కుతూహలంగా, ఆ మాటలంటున్న వ్యక్తికేసి చూశాడు. నల్లగా వున్నాడు అయిదడుగుల నాలుగంగుళాల ఎత్తు. దృఢంగా వున్నాడు.

"అలా అన్నానని నాకు గాంధీ అంటే ఇష్టంలేదని అనుకునేరు. నాకు కృష్ణుడి రాసలీల కన్నా, శివుడు ప్రళయ తాండవం ఇష్టం. ప్రళయమొచ్చి అంతా నశిస్తే, కొత్తవి పుట్టి కొత్త జీవం వస్తుంది. చెడు నశిస్తుంది. అప్పుడు రాసలీల బాగుంటుంది..."

కలకత్తా నుండి మెయిల్ వస్తున్న సూచనగా గంట మ్రోగింది.

రాఘవరావుకు ఆ పొట్టి మనిషి మాటలు బాగా నచ్చాయి. ఆ మాటల వెనకవున్న అంతర్యానికి కాదు. వాటిని విశ్లేషించే గుణానికి.

రాఘవరావుకు అప్పుడు తెలీదు. తను వెతుకుతున్న మనిషి అతనే అని. అతనొక బందిపోటని. అతని పేరు కుసేన్ రాముడని.

* * *

లంబాజీపేటలో సభ ముగిసింది. గాంధీజీ ఉపన్యాసం విన్న జనం తృప్తిగా తమ తమ వూళ్ళకు వెళ్ళిపోయారు.

రాఘవరావుకు అప్పుడు ఒక సమస్య ఎదురైంది. తన పరిశోధన ఎక్కడ మొదలుపెట్టాలి. ఎస్.పి. ఆర్డర్ ప్రకారం లోకల్ పోలీస్ సహాయం తీసుకోకూడదు. స్వయంగా ఆ బందిపోటు ఆచూకీ తియ్యాలి.

ఆ రాత్రికి అక్కడే వుండి, మర్నాటి నుండి ఏం చెయ్యాలన్నది ఆలోచించుకున్నాడు. ఉదయం పోస్టల్ బస్సు రాజమండ్రి నుంచి గన్నవరం వరకు వెడుతుంది. దాంట్లో ఎక్కి అక్విడక్ట్ దగ్గర దిగాడు. వంతెన మీదనుంచి కాలవ. వంతెన దిగువ గోదావరి. కాటన్ ఒక తెల్లవాడైనా, కోస్తా ఆంధ్రకు మేలుచేసిన మహనీయుడుగా


ఆ ప్రాంత ప్రజలు గుర్తుంచుకుంటారు.

వంతెన దిగి ఒక పడవ కుదుర్చుకున్నాడు రాఘవరావు. తనో పల్నువాసినని, ఈ ప్రాంతాలకు కొత్త కాబట్టి గోదావరి షికారు చేయాలనుందని పడవ వాడికి చెప్పాడు. గోదావరి చూడగానే, ఆ నది పుట్టుపూర్వోత్తరాలు గుర్తుకొచ్చాయి.

"బొంబాయి మహా నగరానికి ఈశాన్యంగా ఏభై మైళ్ళ దూరంలో త్రయంబకమనే గ్రామం వుంది. అక్కడ చిన్న నీటి బుగ్గలా పుట్టింది గోదావరి. ఆగ్నేయంగా కొన్ని వందల మైళ్ళు ప్రవహించి, మంజీరా, శబరి మొదలైన ఉపనదులను కలుపుకుని రంపచోడవరం పడమటి భాగం చేరుకుని కొంత పశ్చిమంగా ప్రవహించి ఎత్తయిన పాపికొండల మధ్యనుండి ఉరకలువేస్తూ ముందుకు పరుగు పెడ్తుంది. యువ్వనంలో వుండే తెగువ, ఉత్సాహం ఆ గోదారిది. అక్కడి గోదారి పొడవు రెండువందల గజాలే. నూనూగు మీసాల లేత వయస్సులో యువకుల దార్ఢ్యానికి శరీర పరిమాణానికి పోలికలులేవు. సన్నగా వున్న ఉక్కు శలాకలాగావున్న యువశక్తి గోదారిది. ఇలా ఏడు మైళ్ళు ప్రవహించి నడివయస్సుకు చేరుకున్న గోదారి నలభై మైళ్ళదూరంలో రాజమండ్రి దగ్గర నెమ్మది తనం నేర్చుకుంటుంది.

అక్కడ నుండి ఆధ్యాత్మికత గుర్తుకొస్తుంది. సప్తగోదారిలా మారి సప్త ఋషుల పుణ్యనామాలు తగిలించుకుంటుంది. ధవళేశ్వరం దగ్గర గోదారి రెండుపాయలుగా చీలుతుంది. తూర్పు పాయకు గౌతమీ గోదావరి అని పడమటి పాయకు వశిష్ఠాగోదావరి అని పేర్లు. గౌతమీ గోదారి తూర్పుగా ప్రవహించి, శరీర పటుత్వం తగ్గిన మనిషిలా హీనపడి, పాయలైపోయి, పుట్టుకకు పరాకాష్ఠ అస్తమయం అని నిరూపిస్తూ, అనంతంలాంటి సముద్రునిలో కలిసిపోతుంది. గోదావరి జీవిత కథ అంతటితో ముగిస్తూ."

పడవ నెమ్మదిగా కదుల్తూంటే కదిలిపోయే దృశ్యాలను పరవశించి పోయి చూస్తున్నాడు రాఘవరావు. గంగలా ప్రవహించే నీటి కెరటాలు, మంద్రంగా వీచేగాలి, ఆకాశంలో పచ్చటి ఉద్యానవనంలా, అనేకవందల కొబ్బరి చెట్ల తాటాకు పచ్చటి ఆకులు, క్షితిజంవైపు వంగిన నీలాకాశం.



స్వచ్ఛమైన గాలీ... రోజంతా తిరిగినా రాముడి జాడ తెలియలేదు. మర్నాడు పడవెక్కి లంకలో దిగాడు రాఘవరావు. నది దాటి కొంత దూరం వరకు తెల్లటి ఇసుక. ఇసుక దాటి నడిచిన తర్వాత ఎత్తయిన నది గట్లు. నది గట్టు ఎక్కిన రాఘవరావు అక్కడ కనపడ్డ దృశ్యాన్ని చూసి అవాక్కయి పోయాడు. కంటికి ఆనినంత మేర కొబ్బరి చెట్లు. చెట్లమీద బరువుగా పదులు సంఖ్యలో కొబ్బరికాయలు. నేలమీద ఖాళీలేకుండా పచ్చటి మొక్కలు పొళ్ళు, ముతక బియ్యం, నారకోసం వేచిన గోగుపంట గోగుపంట మొక్కలకు పసుపు పచ్చటి పూలు. పనస చెట్లు, మామిడి చెట్లు.

కనుచూపు మేరలో మనుష్య సంచారం లేదు- దూరంగా ఎక్కడో మోటుబావి నడుస్తున్న గిలక చప్పుడు తప్పితే... చెట్లమధ్య నుంచి వీచే గాలి. పక్షులు చేసేశబ్దాలు అదో ప్రపంచం.

పల్లటి చెట్లక్రింద నడుస్తూ ఆలోచిస్తున్నాడు రాఘవరావు. బందిపోటు రాముడు ఇక్కడే వుండే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. బండి, బస్సు వచ్చే అవకాశం లేదు. జనవాసాలు దూరదూరంగా వుంటాయి. . సమృద్ధిగా తిండి, ఏ చెట్టుక్రింద కూర్చున్నా రోజు గడిచి పోతుంది. ప్రభుత్వానికి కంటకంగా తయారయిన 'కుసీన్ రాముడి' రూపురేఖలు, ఫైలు చదవగా ఏర్పడ్డవి. రాఘవరావు మదిలో మెదిలాయి. ఆ మనిషి భయంకరంగా మాట కర్ణకఠోరంగా వుంటుంది. మనిషి గొంతుకలు కోయడానికి వెనకాడని పశువులాంటి మనిషి.

నడిచి, నడిచి అలసి పోయాడు రాఘవరావు. రోజంతా తిరిగినా ఒక్క మనిషి కనపడలేదు. చీకటి పడుతుండగా తిరిగి గన్నవరం వెళ్ళిపోదామని రేవువున్న దిక్కు బయలుదేరాడు. పగలంతా ఏమీ తినలేదు. ఆకలి విపరీతంగా వేస్తూవుంది. దాహం....

ఎంత దూరం నడిచినా రేవు కనపడలేదు. చీకటి పూర్తిగా ఆవరించింది. గబగబా నడుస్తూనే వున్నాడు రాఘవరావు. రేవు ఆనవాలు లేదు. గోదావరి లంకల్లో దారి తప్పాడు.

ఆకాశంలో చంద్రదర్శనం అయింది. నడవగా నడవగా, నదీ ప్రవాహం ధ్వని వినపడింది. గబగబా నడిచాడు, రాఘవరావు... నది కనపడింది. కొండంత ఆనందమయింది. రేవులో పడవలు లేవు. వెళ్ళిపోయాయి.

నది వెంబడే నడిస్తే ఎక్కడో ఒక పడవ తారస పడకపోతుందా అన్న ఆశతో నది వడ్డునే నడుస్తున్నాడు.

వెన్నెల్లో గోదారి అందంగా ఆహ్లాదంగా వుంది. మురళీలోలుడు వేణువు వూదుతున్న మధుర ధ్వని గాలిమోసుకువస్తోంది. పరవశమైన ఆదిశేషుడు వూపిరి పీలుస్తూ వదుల్తున్నట్టు వెన్నెల్లో మెరిసే ముక్కల గోదారి!

అరటి తోటలు దాటుతుంటే అలికిడి వినపడింది. ఉలిక్కి పడ్డాడు రాఘవరావు. తోటల్లో ఎవరో పరుగెడుతున్న శబ్దం. ఆ శబ్దం వినవచ్చిన వైపు నడిచాడు.

వెన్నెల్లో స్పష్టంగా కనపడడంలేదు. అరటితోట అవతల ఒక గుడిసె. ఆ గుడిసె ముందు వరల నుయ్యి. ఆ నుయ్యి ముందు తాటాకుతో చేసిన బాల్చీ. దానికి తాడు.

రాఘవరావు నీళ్ళు తోడుకుని తాగాడు.

చల్లగా తియ్యగా వున్నాయి నీళ్ళు. సేద తీరింది. గుడిసె తలుపు. తెరుచుకుని ఒక మనిషి, బయటకు వచ్చాడు. రాఘవరావు దగ్గరగా వచ్చి అన్నాడు.

“ఎవరది ఆ నూతి కాడ...”

“రేవు వెదుకుతూ దారి తప్పాను.” రాఘవరావు జవాబుచెప్పాడు.

“అలాగా...”అని రాఘవరావు దగ్గరగా వచ్చి, “ఈ ప్రాంతాలకి కొత్తా బాబూ” అనడిగాడు.

“అవును గన్నవరం వెళ్ళాలి.”

“రేవు దాటి చాలా దూరం వచ్చేశారు. అప్పనపల్లి, పెదపట్నం, మానేపల్లి ఇలా వెళిపోతే ఏదో ఒకటి తగుల్తుంది... గన్నారం దూరం...”

“పొద్దుట్నుంచీ తిరుగుతున్నాను...”

“అలాగా బాబూ! ఈ రాత్రికి మీరెలాగా ఎళ్ళ లేరు. ఇక్కడ పడుకుని రేవు పొద్దునే ఎలిపోదురుగాని...”

రాఘవరావు గుడిసెలోకి వెళ్ళాడు. లోపల విశాలంగా వుంది. మడత మంచం వేసి కూర్చో బెట్టాడు.



### మంత్రి

స్కూల్ కి వెళ్తున్న కుమార్ ని ఆపి అడిగాడు పాపారావు “పాపారావు ఏ శాఖమంత్రి నాయనా?”

“విద్యాశాఖకి. ఎందుకు?” అడిగాడు కుమార్.

“ఆ పాపారావుని నేనే. నా శాఖ ఏదో మర్చిపోయేను” అంటూ గబగబా వెళ్ళిపోయేడు పాపారావు.

—ఎ.శాస్త్రి (కాకినాడ)

“అన్నం అయిపోతంది... తినేద్దురు గాని లేవండి”. గుడిసెలో అతని భార్య మొదటిసారి మాటాడింది.

ముక్కు మొహం తెలీని మనిషికి పట్నంలో మర్యాద ఇలాగే జరుగుతుందా?

“వద్దు... నే తినను...”.

రాఘవరావు మొహమాటంగా అన్నాడు.

“పొద్దునుంచి తిరుగు-తు న్నారు!”

రాఘవరావు నూతి దగ్గర స్నానం చేశాడు, ఇంకో సారి చెప్పించుకోకుండానే, అలసిన శరీరానికి స్నానం అవసరం గ్రహించి.

ఆకలి దావాలనంలా దహించేస్తూంటే, తన హోదా అంతస్తు మరచి పోయాడు.

అల్యూమినియం గిన్నెలలో వడ్డించిన ముతక బియ్యం అన్నం, చింతకాయ పచ్చడి, కుమ్ములో పెట్టిన అరటి కాయల్లో ఉప్పు, మిరపకాయ వేసి చేసిన కూర అద్భుతంగా అనిపించాయి. ఆవురావురని తిన్నాడు. చల్లటి, తియ్యటి నూతి నీళ్ళు కడుపునిండా తాగాడు.

బయట మడత మంచం వేశాడు ఆ గుడిసె మనిషి.

వెల్లకిలా పడుకుని అమృతం వర్షిస్తున్న చంద్రుణ్ణిచూస్తూ, నిద్రలో మునిగిపోయాడు.

తెల్లవారింది. ఇక రేవు వెదుక్కుంటూ పోవచ్చు. అనుకుని లేచాడు రాఘవరావు.

గుడిసెలో వాళ్ళకు వీడ్కోలు చెప్పాలని లోపలకు వెళ్ళాడు... ఆ మరుక్షణం, తేలుకుట్టిన వాడిలా వులిక్కిపడ్డాడు.

కుసీన్‌రాముడు ఇలాటి చోటే వుంటాడు. ఈ గుడిసెలో వాడే రాముడు కాదుకదా!

రాఘవరావును చూసి, ఆ గుడిసె మనిషి నవ్వి అన్నాడు.

### న్యూస్





### సంగీతం

చుట్టుపక్క_వాళ్ళు ఇళ్ళు ఖాళీ చేసి వెళ్ళిపోయేలా దారుణంగా పాడుతున్న సంగీతరావు దగ్గరికి వెళ్ళి అడిగాడు నరహరి "మీరు పాడుతుంటే గాడిదలొస్తాయంటారు. ఎంతవరకు నిజం"

"ఇప్పుడు మీరొచ్చారుగా—?"అని రాగాన్నందుకున్నాడు సంగీతరావు.

—పూసర్ల నారాయణరావు
(విజయనగరం)

"న్రిద బగా పట్టిందా?"

"ఆ... ఇంతకీ నీ పేరేమిటి?"

"రాముడంటారు... కుసీన్ రాముడు."

* * *

రాముడ్ని అరెస్టు చేశాడు రాఘవరావు. అదో ఆనందకరమైన విషయంలా లొంగిపోయాడురాముడు.

రాముడికి తనెవరో ముందే తెలిసినట్టుంది. తన ఇంటికి తనే తీసుకువచ్చాడు అన్న అనుమానం వచ్చింది రాఘవరావుకి.

"రాముడూ! నువ్వు పెద్ద దొంగవై వుండి, ఆ పూరి గుడిసెలో వుంటూ, బీదరికంగా వుండాల్సిన అవసరం ఏమిటి?

పడవలో గన్నవరం తీసుకువెడుతూ అడిగాడు రాఘవరావు.

"అహింస... అహింస... అంటే స్వరాజ్యం తొందరగా రాదు... రక్తానికి... రక్తం... దెబ్బకు... దెబ్బ... ఇదీ మా సిద్ధాంతం. దానికి డబ్బు కావాలి. మన్యంలో పోరాటానికి మా మద్దతువుంది. ఇక్కడా అలాటి వుద్యమాలు వున్నాయి. మేం దోచిన సొమ్ము, మా నాయకుల కిస్తాం... దానిలో ఒక చిన్న కాణీకి కూడా మాకు హక్కులేదు...

ఆశ్చర్యంగా వింటున్నాడు రాఘవరావు. రాముడికున్న సంస్కారం మీద విపరీతమైన గౌరవం ఏర్పడింది.

* * *

సెషన్సు కోర్టులో రాముడిమీద కేసు నడిచింది. అయిష్టంగానే కేసు ప్రాసిక్యూషన్‌కి అప్పగించాడు రాఘవరావు. కోర్టు రాముడికి యావజ్జీవ శిక్షవేసింది. రాముడు నిజానికి రాజకీయ ఖైదీ.

రాఘవరావు రాముడి కేసును రాజకీయ కేసుగా తీసుకోవాలని సిఫారస్ చేస్తూ ఉత్తరాలు వ్రాశాడు. ఎస్.పికి ఆ విషయం తెలిసింది. మండి పడ్డాడు. హెడ్ కానిస్టేబులుగా రివర్ట్ చేశాడు.

రాముడి కేసు రాఘవరావు వదలలేదు. రాముడి నిజాయితీ వివరిస్తూ ప్రభుత్వానికి వ్రాశాడు. రాఘవరావుకు మరో పనిష్‌మెంటు దొరికింది. ఇంక్రిమెంట్లు ఆగిపోయాయి.

రాఘవరావును డిస్‌మిస్ చేసి దేశద్రోహం నేరం క్రింద అరెస్టుచేయవలసిందని ఎస్.పి. ఆజ్ఞ జారీ చేశాడు.

అది అమలుకాలేదు. భారతదేశం స్వతంత్రమయింది.

రాముడ్ని స్వదేశీ ప్రభుత్వం విడుదల చేసింది.

సర్వీస్ రికార్డ్ పాడైన రాఘవరావు రిటైరయ్యేసరికి అతి కష్టంమీద సర్కిల్ అయ్యాడు.

* * *

కార్యక్రమం పూర్తయింది. మంత్రి దూరంగా ఆపిన తన కారు వైపునడుస్తూ రాఘవరావు దగ్గర ఆగాడు. నెమ్మదిగా అన్నాడు.

"వెన్నెల్లో, గోదారి అందంగా వుంటుంది..." కొరడాతో కొట్టినట్టు ఉలిక్కిపడ్డాడు రాఘవరావు.

"మీరు... మీరు..."

తత్తరపాటు, ఆశ్చర్యం, సంభ్రమం ఒక్కసారి రాఘవరావును చుట్టుముట్టాయి.


"నేనే... కుసీన్ రాముడ్ని...".


ఆనాటి బందిపోటు ఈనాడు మంత్రి, రామదాసు కుసీన్ రాముడు... దొంగల్లో దొర... దొరల్లో వున్న దొంగలకన్నా నయం. రాముడు వజ్రంలాటి మనిషి. ఆనాటి ముతక వజ్రం, ఈనాటి సాన పట్టిన వజ్రం.✱


## మీ వంటింటికి అత్యావసరం
## Elektro మిక్సర్/గ్రైండర్.

మీ వంటింటి అవసరాలకు ఒక చక్కని జవాబు. ఎలెక్ట్రో మిక్సర్/గ్రైండర్ మిక్కిలి నాణ్యమైనవే కాకుండా, మీ అవసరాలకు సరిపడా రూపొందించ బడిన దృఢమైన శక్తివంతమైన మిక్సర్. అధునాతన పరిజ్ఞానంతో రూపొందించ బడి, వివిధ రకములైన వేగములతో పనిచేసేటట్లు రూపొందించబడినది. ఈ వేగములు మార్చుట చాలా సులభము.

భారతీయ సాంప్రదాయపు వంటలకు సరిగ్గా సరిపడేటట్లు రూపొందిచబడి, సులభశైలిలో ఉపయోగించ గలిగేది.
ఏ విధంగా ఆలోచించినా మీ గృహమునకు ముఖ్యావసరము.






Elektro మీ సౌకర్యాలకు సార్థకత

స్పేడ్ ఎలక్ట్రో ప్రై.లిమిటెడ్ 261/3RT, సంజీవరెడ్డినగర్,
హైదరాబాదు 500038, ఫోన్ నెం:263649
బ్రాంచి ఆఫీసు 48-7-65, శ్రీనగర్, విశాఖపట్టణం.
యూనివర్సల్ ఎంటర్ ప్రైజెస్, ప్రకాశం రోడ్డు, ఎస్.బి.ఐ ఎదుట గవర్నరు పేట, విజయవాడ. ఫోన్: 64648
పేరొందిన డీలరందరి వద్ద లభించును.

V.R. MATHUR/86